అమరావతిలో సందడిగా సాహిత్య ఉత్సవాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఏపీ ఎస్‌ఆర్‌ఎంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభమైన అమరావతి సాహిత్య ఉత్సవాలు రాజధాని ప్రాంతానికి సరికొత్త సందడిని తీసుకొచ్చాయి. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని పలు జిల్లా నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి ప్రముఖ కవులు, కథా రచయితలు, అనువాదకులు, సాహిత్యాభిలాషులు, విద్యార్థులు తరలివచ్చారు. వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులు, సాహితీ ప్రేమికులు ఉత్సవాలకు హాజరయ్యారు. నాటకం, సంప్రదాయ కళలు, వివిధ సామాజిక, సాహిత్య అంశాలపై చర్చలు సాగాయి. ఈ సందర్భంగా ప్రదర్శించిన నాటికలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తమిళనాడుకు చెందిన ప్రముఖ రచయిత్రి మినీ కృష్ణన్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్విని పొడపాటి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలు, సంప్రదాయ హస్తకళలు, ఆర్ట్ ఇన్‌స్టలేషన్స్ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. అమరావతిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ నెల 9న ప్రముఖ సినీ హాస్య నటుడు బ్రహ్మానందం సాహిత్య ఉత్సవాలకు హాజరై ప్రసంగించనున్నారు. కార్యక్రమంలో కలెక్టర్ సాయికాంత్ వర్మ, యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్, వర్సిటీ డీన్ విష్ణువర్ధన్, సాహిత్య ఉత్సవాల డైరెక్టర్లు ఆర్జు బసు, శయంతన్ ఠాగూర్ తదితరులు హాజరయ్యారు.



కార్యక్రమంలో పాల్గొన్న రచయితలు, విద్యార్థులు, అనువాదకులు, సాహిత్యాభిలాషులు

దసరా వేడుక.. యాప్‌తో తెలిక..!

★ ఏఐతో అనుసంధానం.. భక్తులకు దిశానిర్దేశం

ఈనాడు, అమరావతి

దసరా ఉత్సవాలకు సంబంధించిన సమగ్ర సమాచారం, సేవలను అందించేలా ప్రత్యేక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు. దసరా 2026 పేరుతో ఈ యాప్ 'ప్లేస్టోర్‌'లో అందుబాటులో ఉంది. ఏఐతో అనుసంధానించి భక్తులు ఏం అడిగినా.. టెక్స్ట్ రూపంలో చూపించడంతో పాటు చదివి వాయిస్‌లో వినిపించేలా ప్రత్యేక ఆప్షన్ ఇందులో ఉంది. దర్శన వేళలు, దుర్గమ్మ దసరా రూపాలు సహా ఏ వివరాలు అడిగినా స్పష్టంగా తెలిపి వారిగా చూపిస్తుంది.

అన్ని సేవలూ.. మ్యాప్‌లతో సహా..

యాప్‌ను భక్తులు తేలికగా వినియోగించుకునేలా ఇంటర్‌ఫేస్‌ను రూపొందించారు. పది రోజుల దసరా వేడుకల్లో దర్శన వేళలు, క్యూలైన్లలో ఎంత సమయం పడుతుంది, అమ్మవారి అలంకారాలు, అన్నదానం, ప్రసాదాల కౌంటర్లు, పార్కింగ్ ప్రాంతాలు, హోల్డింగ్ పాయింట్లు, స్పెషల్ ఈవెంట్స్, స్నాన ఘాట్లు సహా అన్నింటి వివరాలు యాప్‌లో పొందుపరిచారు. ఏ సమాచారం కావాలన్నా.. యాప్‌లో సంబంధిత ఐకాన్‌ను క్లిక్ చేస్తే ఆ ప్రాంతం ఎంత దూరంలో ఉందనేది మ్యాప్‌తో సహా చూపిస్తోంది.

★ అన్నప్రసాదం పొట్ల వివరాలు, దర్శనానికి ఎంత సమయం పడుతుందనే సమాచారం యాప్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. ★ ప్రసాదాల కౌంటర్లు ఎక్కడెక్కడ ఉన్నాయి, ఇతరత్రా ఆహార కాంప్లెక్స్ ఎలా ఉంటాయో వివరాలు తెలుస్తాయి. ★ దేవస్థానం బస్సులు, వాటి లైవ్ ట్రాకింగ్ ★ పార్కింగ్ వివరాలు, మ్యాప్ నావిగేషన్ ★ అత్యవసర వైద్య సేవలు, పోలీస్, ఫైర్ వివరాలు ★ చిన్నారుల భద్రతకు ఆర్ఎఫ్ఐడీ చేతిబ్యాండ్లు ★ భక్తుల ఫిర్యాదులు, ఫీడ్‌బ్యాక్, సూచనలు ★ రియల్‌టైమ్ అలర్ట్స్, అత్యవసర ప్రకటనలు.

పత్తి రైతు లాభపడేలా చర్యలు

మిర్యాలపాడు, న్యూస్‌టుడే: పత్తి రైతులు మరింత లాభపడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కాకుమాను శ్రీనివాసరావు వెల్లడించారు. వరల్డ్ కాటన్ డే సందర్భంగా గుంటూరు మిర్చియార్డులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆధ్వర్యంలో బుధవారం రిఫార్మ్ ఉత్సవ్ పేరిట రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గుంటూరులో పత్తికి విడదీయని అనుబంధం ఉందని చెప్పారు. నాణ్యమైన పత్తి పండిస్తూ ప్రాధాన్యం నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. పూర్వ వైభవం తీసుకువచ్చేలా రైతులు, వ్యాపారులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. లాం ఫామ్‌లో పలు పత్తిపల్లి తట్టుకునే నూతన వంగడాలు వృద్ధి చేస్తున్నారని, అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నామని తెలిపారు. మిర్యాపల్లి ఛైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ.. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో గత ఏడాది రైతులకు అసౌకర్యానికి గురయ్యారని చెప్పారు. మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జిన్నింగ్ పరిశ్రమ నిలదొక్కుకునేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఒక శాతం సెస్సు విషయాన్ని ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.



ప్రసంగిస్తున్న మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ శ్రీనివాసరావు. వేదికపై అప్పారావు, చాముండేశ్వరి, దివాకర్, నిరంజన్‌కుమార్

దిశానిర్దేశం చేసేలా వ్యవసాయ పంచాంగం

లాం ఫామ్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ చాముండేశ్వరి మాట్లాడుతూ.. రైతులకు పత్తి పంట సాగు చేసే సమయంలో ఎన్నో సందేహాలు వస్తుంటాయని, ఎప్పుడు ఏం చేయాలో వ్యవసాయ పంచాంగాన్ని విడుదల చేస్తున్నామని చెప్పారు. తగిన సలహాలు ఇస్తున్నామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో 15 శాతం మంది రైతులు పంట సాగు చేయలేకపోయారన్నారు. గులాబీ రంగు దోమను తట్టుకునేలా బీటీ-2 వంగడం ఉత్పత్తి చేశామని వెల్లడించారు. సీసీఐ డీజీఎమ్ నీరజ్ కుమార్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ కపాస్ కిసాన్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. రిజిస్ట్రేషన్, స్లాట్ బుకింగ్, ఆధార్ లింక్ ఆన్‌లైన్ పేమెంట్ చేస్తున్నామని వివరించారు. మార్కెటింగ్ జేడీ దివాకర్, ఏపీ కాటన్ టీఏసీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సాంబశివరావు, మార్కెటింగ్ ఏడీ సత్యనారాయణ చౌదరి, మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ వర్సిటీ ప్రవేశాలకు 13న తుది గడువు

ఎస్వీఎన్‌కాలనీ(గుంటూరు): ఏపీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ప్రవేశాలకు ఈనెల 13వ తుది గడువని గుంటూరు ప్రాంతీయ అధ్యయన కేంద్ర సమన్వయకర్త పి.గోపీచంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ/ బీకామ్/ బీఎస్సీ కోర్సుల్లో చేరదానికి ఇంటర్/ పాలిటెక్నిక్/ ఐటీఐ ఉత్తీర్ణత పొందిన వారు అర్హులని పేర్కొన్నారు. బీఎల్ఐఎస్‌లో చేరడానికి డిగ్రీలో ఓసీలకు 50 శాతం, బీసీ/ ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు ఉండవలని చెప్పారు. దరఖాస్తుదారులు www.braouap.ac.in లో రిజిస్టర్ చేసుకోవడంతోపాటు ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. కోర్సు రుసుము చెల్లించాలి. వివరాలకు 73829 29605 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపునకు ఆదేశం

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటనకు ముందు గ్రామాల్లో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక పంపాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్.. జిల్లా అధికారులను ఆదేశించింది. దీంతో బుధవారం జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు, బాపట్ల జిల్లాలకు చెందిన ఎంపీడీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల కమిషన్ కోరిన సమాచారాన్ని సేకరించి వెంటనే పంపాలని స్పష్టం చేశారు. గతంలో జరిగిన ఎన్నికల్లో చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలు, సున్నిత ప్రాంతాల వివరాలు పంపాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అనువుగా మౌలిక వసతులు కల్పించాలని పేర్కొన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లేలా రూట్లు రూపొందించి ప్రతిపాదనలు అందజేయాలన్నారు. పోలింగ్ మెటీరియల్ ఎంత అవసరమో తెలియజేయాలని ఆయన సూచించారు.

వాస్తవ విస్తీర్ణం ఆధారంగా ల్యాండ్ పూలింగ్

తుళ్లూరు, న్యూస్‌టుడే: రైతులు వాస్తవంగా అనుభవంలో ఉన్న భూమి విస్తీర్ణం చూపి, భూమి అధికారిక పత్రాలు సమర్పిస్తే రెవెన్యూ, సీఆర్డీఏ సిబ్బంది సర్వే చేసి వెంటనే ల్యాండ్ పూలింగ్‌లో భూములు తీసుకుంటారని కలెక్టర్ సాయికాంత్ వర్మ తెలిపారు. రెండో దశ ల్యాండ్ పూలింగ్ గ్రామం వడ్డమాను సీఆర్డీఏ కార్యాలయంలో కలెక్టర్ బుధవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చే రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ పుస్తకం, పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్, భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్, లింక్ డాక్యుమెంట్ పత్రాలు, ఆధార్ లింక్ చేసిన ఫోన్ నంబర్, రెండు ఫొటోలు సమర్పిస్తే వెంటనే ల్యాండ్ పూలింగ్‌లో తీసుకుని రసీదులు అందిస్తారని చెప్పారు. సర్వే సమయంలో రైతులు స్వష్టమైన హద్దులను ఆధారంగా చూపాలన్నారు. డొంక రోడ్లు, ప్రభుత్వ భూములు కలిసిన చోట వాస్తవ విస్తీర్ణం మేరకు మాత్రమే భూములను పూలింగ్‌కు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ భూమి పత్రాలు, రీసర్వే పత్రాల్లోని కొలతల్లో తేడాలు ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలోని చెరువు పరిధి భూముల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీఆర్డీఏ అదనపు కమిషనర్ కె.కార్తీక్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ రామచంద్ర, తహసీల్దార్ ఎం.హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటీపీ చెబితేనే ఎన్‌సీడీ పరీక్ష

రోగులకు ఫోన్ తప్పనిసరి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: అసంక్రమిత వ్యాధుల (మధుమేహం, బీపీ, క్యాన్సర్) నిర్ధారణ పరీక్షలకు ప్రజల వద్ద తమ మొబైల్ ఫోన్ వెంటతెచ్చి, ఓటీపీ వివరాలు ఆరోగ్య సిబ్బందికి తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పద్మావతి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం తన చాంబర్‌లో ఆమె.. జిల్లా వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌సీడీ స్క్రీనింగ్‌పై పలు సూచనలు చేశారు. పట్టణ, గ్రామీణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వచ్చి ఎన్‌సీడీ పరీక్షలు చేసే సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు కోసం ప్రజల ఫోన్‌కు ఓటీపీ వస్తుందని చెప్పారు. ఆ ఓటీపీ చెప్పి పరీక్ష పూర్తి చేయించుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆమె కోరారు.

మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్

ప్రకటన

Roc.No: 2213/2026/G1. తేదీ: 07.10.2026.

ప్రభుత్వం జారీ చేసిన G.O.Ms.No.65, తేదీ 24.03.2026లోని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ (వార్డుల పునర్విభజన) నియమావళి, 1996లోని నియమం 8 నిబంధనల మేరకు, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని 62 వార్డులు/డివిజన్లుగా విభజించినట్లు ప్రజలకు తెలియపరచడమైనది. దీనికి సంబంధించిన సరిహద్దుల వివరాలు 'ఫారం-I'లో పొందుపరచబడ్డాయి మరియు ఈ వివరాలు ప్రజల పరిశీలన నిమిత్తం 08.10.2026న మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయ నోటీసు బోర్డుతో పాటు ప్రముఖ ప్రభుత్వ కార్యాలయాలలో కూడా ప్రదర్శించబడతాయి. ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 7 రోజులలోపు, ఏవైనా సూచనలు లేదా అభ్యంతరాలు ఉంటే, వాటిని మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు సమర్పించ వలెసిందిగా మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నివాసితులను కోరడమైనది.

సం/- కమిషనరు
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

అల్లర్లు సృష్టిస్తే పీడీ చట్టం ప్రయోగిస్తాం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు పోలీసు యంత్రాంగం పకడ్బందీగా సిద్ధం చేసుకోవాలని.. గత ఎన్నికల జాబితా ఆధారంగా సున్నితమైన, అత్యంత సున్నితమైన ప్రాంతాలను గుర్తించాలని ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశించారు. బుధవారం పోలీసు కార్యాలయంలో జిల్లాస్థాయి నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుకొంటే ఎక్కువ ఎన్‌డీపీఎస్ కేసులున్న నిందితులపై పీడీ యాక్ట్ నమోదుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏఎస్పీ రమణమూర్తి, డీఎస్పీలు అరవింద్ శ్రీనివాస్, సీతారాం, బెల్లం శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణ, జనార్దనరావు, కాంతారావు, శివాజీ తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎస్పీ చేసిన కీలక సూచనలు...



మాట్లాడుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, పక్కన ఏఎస్పీ రమణమూర్తి

★ రెవెన్యూ అధికారులు, ప్రజలతో సమన్వయంతో పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు. ★ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలు, సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం. ★ పోలింగ్‌కు అంతరాయం కలిగించే వ్యక్తులను బైండోవర్ చేయడం. ★ అల్లర్లు సృష్టించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ చట్టం ప్రయోగం. ★ ఎన్నికల కోడ్ సందర్భంగా రాకపోకలు గల్లనే పోలీసుల తనిఖీ ★ ప్రతి సబ్ డివిజన్‌లో ప్రత్యేకంగా ఎన్నికల సెల్ ఏర్పాటు.

గుంటూరు - వికారాబాద్ ప్రత్యేక రైళ్లు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: దసరా పండగ నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గుంటూరు- వికారాబాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రైలు నం. 07227 గుంటూరు - వికారాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 8, 10 తేదీల్లో గుంటూరు నుంచి రాత్రి 9.45 గంటలకు బయలుదేరి మరుసటిరోజు ఉదయం 5 గంటలకు వికారాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నం. 07228 వికారాబాద్ - గుంటూరు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 9, 11 తేదీల్లో వికారాబాద్ నుంచి రాత్రి 10 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 6.10 గంటలకు గుంటూరు చేరుకుంటుంది. ఇవి సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, చర్లపల్లి, సికింద్రాబాద్, బేగంపేట, హైటెక్ సిటీ మీదుగా నడుస్తాయి. 2ఏసీ టూ టైర్, 6 ఏసీ త్రీ టైర్, 8 స్లీపర్, 4 జనరల్ కోచ్‌లతో సహా మొత్తం 22 బోగీలు ఉంటాయని వెల్లడించింది.

ప్రాతూరు కరకట్టపై దారి దోపిడీ

ఫోన్‌పే చేయించి.. ఏటీఎం నుంచి నగదు డ్రా చేసి..

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని దారి దోపిడీకి గురైన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కానాల సోహిత్ మంగళవారం అర్ధరాత్రి విజయవాడ నుంచి స్వగ్రామమైన తాడేపల్లి మండలం ప్రాతూరుకు ద్విచక్ర వాహనంపై కరకట్ట మార్గాన వెళ్తూరు. విజయవాడ క్లబ్ దాటిన తర్వాత ఓ వ్యక్తి లిఫ్ట్ అడిగాడు. ఇవ్వాలని కోరడంతో వాహనాన్ని ఆపారు. ఇంతలో మరో ఇద్దరు యువకులు వచ్చి సోహిత్‌ను నిర్బంధించి నగదు ఇవ్వాలని కోరారు. తన వద్ద నగదు లేదని చెప్పడంతో ఫోన్‌పే చేయమన్నారు. రూ.30 వేలు ఫోన్‌పే చేయించుకున్నారు. అంతటితో వదలకుండా ఆతడి వద్ద ఉన్న ఏటీఎం కార్డు ఇవ్వాలని కొట్టడంతో చేసేది లేక ఇచ్చాడు. పిన్ నంబర్ చెప్పాలని కోరగా.. చెప్పకపోవడంతో మరోసారి దాడి చేశారు. దీంతో పిన్ చెప్పాడు. ఆ తర్వాత వ్యక్తులు సోహిత్ బైక్ తీసుకుని ఏటీఎంకు వెళ్లి మరో రూ.35 వేలు డ్రా చేసుకుని వచ్చారు. అంతటితో వదలకుండా దాదాపు రెండు గంటలు వేధిస్తూ దౌర్జన్యం చేశారు. తెల్లవారుజామున మూడు గంటల సమయంలో వదిలిపెట్టారు. ఎవరికైనా చెబితే అంతుచూస్తామని బెదిరించారు. దీంతో చేసేది లేక సదరు వ్యక్తి ప్రాతూరు చేరుకుని బుధవారం గ్రామంలో జరిగిన ఘటన గురించి చెప్పగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఐదుగురు వ్యక్తులు తనపై దాడి చేసి నగదు తీసుకున్న విషయంపై ఫిర్యాదు చేశారు. విజయవాడ గ్రామీణాలోతకు చెందిన వ్యక్తులుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రత్యేక బృందాల నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టాయి. సీఐ వీరేంద్రబాబు జరిగిన ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి నిందితులను గుర్తించారు. కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.ల్లో)

బ్రాయిలర్ ఫాం లిఫ్టింగ్ ధర - 145, రిటైల్ ధర - 172, డ్రెస్డ్ విత్ స్కిన్ - 267, విత్ అవుట్ స్కిన్ - 301. కృష్ణ జిల్లా వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫాం లిఫ్టింగ్ ధర -145 రిటైల్ ధర 172 డ్రెస్డ్ విత్ స్కిన్ - 267 విత్ అవుట్ స్కిన్ - 301. అమరావతి పౌల్ట్రీ బ్రీడర్స్ & ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫాం లిఫ్టింగ్ ధర - 155, 164, 175 డ్రెస్డ్ విత్ స్కిన్ - 300 విత్ అవుట్ స్కిన్ - 310.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధానిలోని రహదారిపై ప్రమాదవశాత్తు క్రేన్ కింద పడి ఒక వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన బుధవారం రాత్రి మండదం సమీపంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. పల్నాడు జిల్లా అమరావతి మండలం అత్తలూరు గ్రామానికి చెందిన ఒప్పంద ఉపాధ్యాయుడు కోట కల్యాణరావు (51) విజయవాడ నుంచి ద్విచక్ర వాహనంపై రాయపూడి వైపు వెళ్తున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డుపై వాహనం అదుపు తప్పి పడ్డారు. అదే సమయంలో వెనుక వస్తున్న క్రేన్ అతని పైకి ఎక్కింది. చక్రాల కింద పడి తీవ్రంగా గాయపడిన కల్యాణరావు ప్రమాద స్థలంలోనే మృతి చెందారు. మండదం టిడ్కో గృహాల సమీపంలో ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు మృతదేహాన్ని స్థలానికి వచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయనకు వివాహం కాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ట్రాఫిక్ సీఐ కోటేశ్వరరావు తెలిపారు.

కారణం మట్టి కుప్పలేనా

సీడ్ యాక్సెస్ రహదారిపై అడ్డదిడ్డంగా మట్టి, ఇసుక కుప్పలు పోస్తున్నారు. పనులు జరిగే సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం సీడ్ యాక్సెస్ రహదారిపై ప్రమాదం జరిగిన ప్రాంతంలో కూడా రోడ్డుపై మట్టి కుప్పలు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. సీడ్ యాక్సెస్ రహదారిపై ప్రమాదాలు జరగకుండా సీఆర్డీఏ కమిషనర్ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ గౌరవనీయ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో: మంగళగిరి

E.P.No. 23/2024 in O.S.No. 46/2022 మరియు FDP No. 1044/2023

DHR: M/s. ఆర్ & ఎస్ సీ ఫుడ్స్ దాని మేనేజింగ్ పార్టనర్‌లో ఒకరైన శ్రీ అలపాటి తులసి వెంకటరమణ, S/o. సోమయ్య, Flat No. 103, క్రాంతి రెసిడెన్సీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర. గారి ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది. భీమవరం-2, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ... డి.హెచ్.ఆర్./పిటీషనర్/వాది

మరియు

JDR/ రెస్పాండెంట్/ప్రతివాది: శ్రీ సాయినీడి శ్రీకాంత్, S/o. శ్రీనివాసరావు, @ వెంకటేశ్వరరావు, బిల్డర్, D.No. 3-16-195, Flat No. 103, బంధిమెస్ట్ర అపార్ట్‌మెంట్స్, శ్రీ విద్య కాలనీ, వెంకట్ నగర్, కాకినాడ అర్బన్ మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర.

దిగువ షెడ్యూల్లు దాఖల సిరిస్తేప్తై శ్రీ కోర్టు వారు పబ్లిక్ వేలం ది. 26-10-2026వ తేది సం॥ తేదీన ఉదయం 10.30 గం॥ల నుండి వేలం పాట జరుపబడును. కావలసినవారు వేలంలో పాల్గొని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై పాడుకొనవలెను.

వేలం జరుగు తేదీ: 26–10–2026

SCHEDULE: An Extent of '167' Sq. Yards of site, bearing Plot No. 40, in D.No. 48/1 subdivisioned as D.No. 48/1B in full extent Ac. 3-42 Cents vide under CRDA, Guntur LPA No. 46/2018/GST approval Plan, situate in Thadikonda Grama Panchayat, Tadikonda Village, Thadikonda Mandal, Guntur District, AP with the Sub-Registry of Tadikonda is bounded by:
East: Land of Sri Cherukuri Srinivasa Rao - 30', South: Flat No. 39 as per Plan - 50', West: 40' Width Road as per Plan - 30' North: Flat No. 41 as per Plan - 50'.

డి.హెచ్.ఆర్. వాల్యూ: 12,00,000/-, అప్‌సెట్ వాల్యూ: 20,00,000/-
శ్రీ కోర్టు వారి అనుమతితో (డి.హెచ్.ఆర్. వారి అడ్వకేట్)
1. ఉండవల్లి జగదీష్ వి.సి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా
2. గద్దె విజయచందర్,
గుంటూరు, తాడికొండ మంగళగిరి, గుంటూరు జిల్లా
08-10-2026 సెల్ ఫోన్ నం. 9615561556, 9032302417

వేలం ప్రకటన

మహారాజశ్రీ గౌరవనీయ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో: మంగళగిరి

E.P.No. 27/2024 in O.S.No. 48/2022 మరియు FDP No. 1046/2023

DHR: M/s. ఆర్ & ఎస్ సీ ఫుడ్స్ దాని మేనేజింగ్ పార్టనర్‌లో ఒకరైన శ్రీ అలపాటి తులసి వెంకటరమణ, S/o. సోమయ్య, Flat No. 103, క్రాంతి రెసిడెన్సీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర. గారి ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది. భీమవరం-2, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ... డి.హెచ్.ఆర్./పిటీషనర్/వాది

మరియు

JDR/ రెస్పాండెంట్/ప్రతివాది: శ్రీ సాయినీడి శ్రీకాంత్, S/o. శ్రీనివాసరావు, @ వెంకటేశ్వరరావు, బిల్డర్, D.No. 3-16-195, Flat No. 103, బంధిమెస్ట్ర అపార్ట్‌మెంట్స్, శ్రీ విద్య కాలనీ, వెంకట్ నగర్, కాకినాడ అర్బన్ మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర.

దిగువ షెడ్యూల్లు దాఖల సిరిస్తేప్తై శ్రీ కోర్టు వారు పబ్లిక్ వేలం ది. 26-10-2026వ తేది సం॥ తేదీన ఉదయం 10.30 గం॥ల నుండి వేలం పాట జరుపబడును. కావలసినవారు వేలంలో పాల్గొని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై పాడుకొనవలెను.

వేలం జరుగు తేదీ: 26–10–2026

SCHEDULE: An Extent of '167' Sq. Yards of site, bearing Plot No. 42 in D.No. 48/1 subdivisioned as D.No. 48/1B in full extent Ac. 3-42 Cents vide under CRDA, Guntur LPA No. 46/2018/GST approval Plan, situate in Thadikonda Grama Panchayat, Tadikonda Village, Thadikonda Mandal, Guntur District, AP with the Sub-Registry of Tadikonda is bounded by:
East: Land of Sri Cherukuri Srinivasa Rao - 30', South: Flat No. 41 as per Plan - 50', West: 40' Width Road as per Plan - 30' North: Flat No. 43 as per Plan - 50'.

డి.హెచ్.ఆర్. వాల్యూ: 12,00,000/-, అప్‌సెట్ వాల్యూ: 20,00,000/-
శ్రీ కోర్టు వారి అనుమతితో (డి.హెచ్.ఆర్. వారి అడ్వకేట్)
1. ఉండవల్లి జగదీష్ వి.సి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా
2. గద్దె విజయచందర్,
గుంటూరు, తాడికొండ మంగళగిరి, గుంటూరు జిల్లా
08-10-2026 సెల్ ఫోన్ నం. 9615561556, 9032302417

వేలం ప్రకటన

మహారాజశ్రీ గౌరవనీయ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో: మంగళగిరి

E.P.No. 25/2024 in O.S.No. 52/2022 మరియు FDP No. 1050/2023

DHR: M/s. ఆర్ & ఎస్ సీ ఫుడ్స్ దాని మేనేజింగ్ పార్టనర్‌లో ఒకరైన శ్రీ అలపాటి తులసి వెంకటరమణ, S/o. సోమయ్య, Flat No. 103, క్రాంతి రెసిడెన్సీ, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర. గారి ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్నది. భీమవరం-2, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్. ... డి.హెచ్.ఆర్./పిటీషనర్/వాది

మరియు

JDR/ రెస్పాండెంట్/ప్రతివాది: శ్రీ సాయినీడి శ్రీకాంత్, S/o. శ్రీనివాసరావు, @ వెంకటేశ్వరరావు, బిల్డర్, D.No. 3-16-195, Flat No. 103, బంధిమెస్ట్ర అపార్ట్‌మెంట్స్, శ్రీ విద్య కాలనీ, వెంకట్ నగర్, కాకినాడ అర్బన్ మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆం.ప్ర.

దిగువ షెడ్యూల్లు దాఖల సిరిస్తేప్తై శ్రీ కోర్టు వారు పబ్లిక్ వేలం ది. 26-10-2026వ తేది సం॥ తేదీన ఉదయం 10.30 గం॥ల నుండి వేలం పాట జరుపబడును. కావలసినవారు వేలంలో పాల్గొని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై పాడుకొనవలెను.

వేలం జరుగు తేదీ: 26–10–2026

SCHEDULE: An Extent of '167' Sq. Yards of site, bearing Plot No. 49 & Individual House therein in D.No. 48/1 subdivisioned as D.No. 48/1B in full extent Ac. 3-42 Cents vide under CRDA, Guntur LPA No. 46/2018/GST approval Plan, situate in Thadikonda Grama Panchayat, Tadikonda Village, Thadikonda Mandal, Guntur District, AP with the Sub-Registry of Tadikonda is bounded by:
East: Land of Sri Cherukuri Srinivasa Rao - 30', South: Flat No. 48 as per Plan - 50', West: 40' Width Road as per Plan - 30' North: Flat No. 50 as per Plan - 50'.

డి.హెచ్.ఆర్. వాల్యూ: 12,00,000/-, అప్‌సెట్ వాల్యూ: 40,00,000/-
శ్రీ కోర్టు వారి అనుమతితో (డి.హెచ్.ఆర్. వారి అడ్వకేట్)
1. ఉండవల్లి జగదీష్ వి.సి, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా
2. గద్దె విజయచందర్,
గుంటూరు, తాడికొండ మంగళగిరి, గుంటూరు జిల్లా
08-10-2026 సెల్ ఫోన్ నం. 9615561556, 9032302417

ఇండియన్ బ్యాంక్ Indian Bank — గుంటూరు బ్రాంచి, డోర్ నెం.10-1-1, 1వ లైను, సాంబశివపేట, నాజ్‌సెంటర్, గుంటూరు జిల్లా. ఫోన్: 0863-2220804, 6309872180

APPENDIX-IV-A [See provision to rule 8(6) / 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టము 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / 9(1) తో చదువుకొని సెక్యూరిటీ వున్న స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకపు ప్రకటన. ... (1) ఋణగ్రహీత: M/s. విజయలక్ష్మి ట్రేడర్స్ ... తేది 07.10.2026 నాటికి రూ.6,15,76,716.00 ... "ఎక్కడ ఏ విధంగా ఉన్నది", "ఏది ఉన్నది అది", "ఉన్నది ఉన్నట్లుగా" ప్రాతిపదికన ...

ఆస్తి యొక్క వివరణ: తనఖాదారుడు ... సర్వే నెం. 291/1A ... మొత్తం 3.00 ఎకరాల విస్తీర్ణం గల దానిలో ... 14,520 చదరపు గజాలు ...

రిజర్వు ధర	రూ.2,67,16,000.00
ధరావతు మొత్తం	రూ.26,71,600.00
బిడ్ పెంపుదల మొత్తం	రూ.1,00,000.00
ఇ-వేలం తేది మరియు సమయం	తేది: 28.10.2026, సమయం: ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి ఐడి నెం.	IDIB7381258547A

బిడ్డర్లు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance (ప్రైవేట్ లిమిటెడ్) వెబ్‌సైట్ (https://baanknet.com) ను సందర్శించవలెను. సాంకేతిక సహాయం కోసం దయచేసి ఫోన్ నెం. 8291220220. రిజిస్ట్రేషన్ స్థితి కోసం మరియు EMD స్థితి కోసం దయచేసి support.baanknet@psballiance.com ను సంప్రదించండి. ... https://baanknet.com ... మరిన్ని వివరాలకు బ్యాంకు అధికారి: శ్రీ ఆర్.మురళీ మోహన్ రెడ్డి (బ్రాంచి మేనేజర్), మొబైల్: 6309872180.

తేది: 07.10.2026, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

EENADU Classifieds

MISSING

కనబడుటలేదు



సయ్యద్ అక్తరున్నీసా W/o. కరీం (లేటు) D.No. 15-6-52, 38 లైన్, రెడ్డిపాలెం, ఓల్డ్ గుంటూరు, గుంటూరు. వయస్సు: 56 సం॥లు, పై ఫొటోలోని ఆమె మా తల్లి గారు ది. 25-10-24 నుండి కనబడుట లేదు. ఆమె ఆరోగ్యం కూడా నిలకడగా లేదు. ఆమె ఆచూకి తెలిసిన వారు క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు. తగిన పారితోషికం ఇవ్వబడును. ☎ 91603 51256 & 70757 19616

JOBS

గుంటూరు ఎ.టి.అగ్రహారంలో ఇంటిలో వాచ్‌మెన్ మరియు ఇంటి పనికి 45 ఏళ్ళలోపు అనుభవమున్న దంపతులు కావలెను. భర్త ఇంటి భద్రత & 2 కుక్కలను చూసుకోవలెను. భార్య ఇంటి పనులు చేయవలెను. జీతం రూ 20,000/- 2 గదుల వసతి ఇవ్వబడును. ✆ 8500482999

ఉద్యోగ అవకాశం. కాజా టోల్ ప్లాజా వద్ద కాఫీ షాపులో ఇన్‌ఛార్జి పోస్టుకు -2 పోస్టులు కావలెను. Place: కాజా టోల్ ప్లాజా- కాఫీ షాప్. Timings: నైట్ షిఫ్ట్ పురుషులు మాత్రమే. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంప్రదించండి: ✆ 82475 38387.

గుంటూరులోని కంపెనీ నందు పని చేయుటకు 18 సం॥ నుండి 35 లోపు 5G వెల్డర్స్ కావలెను. జీతం 20 వేల నుండి 35 వేల వరకు. 9849055133.

గుంటూరులోని ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు అనుభవం గల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ ఆఫీస్ సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: 8074115801, 7997940619, 9951568656.

LVR క్లబ్, గుంటూరులో పనిచేయుటకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ వచ్చి, వివాహము అయిన 1.లేడీ అకౌంటెంట్ - 2, అర్హత: M.S.ఆఫీస్, ట్యాలీ చేయగలిగిన 2.లేడీ కంప్యూటర్ ఆపరేటర్ D.T.P. వచ్చినవారు 3.లేడీ రిసెప్షనిస్ట్: ఇంగ్లీష్ & బాయ్స్, స్టీవార్డ్స్ స్పెంచర్లు కావలెను. 9493269918.

సుజీతమ్ హెల్త్ మ్యాగజైన్ వారికి పత్రిక సేల్స్ చేయుటకు జిల్లా వారీగా పేపర్ ఏజెంట్లు అనుభవం వున్నవారు కావలెను. సెలరీ + ఇన్సెంటివ్, అలవెన్సులు ఇవ్వబడును. ✆: 79978 89555.

AK హెల్త్‌కేర్ మెడికల్ ఏజెన్సీలోని, పట్టాభిపురం, గుంటూరు. మా ఆఫీసులో ఫార్మసిస్ట్ కావలెను (అనుభవం లేకున్నా పర్వాలేదు) & డెలివరీ బాయ్స్ కావలెను. 18-25Y. Q: 10th/Inter. 9705969421

క్యూర్ ప్యూర్ హోమ్‌కేర్, దిలీస్‌ఏసనగర్. వృద్ధులను చూసుకోవడానికి 24 గం. ఉండే కేర్‌టేకర్ కావలెను. ఉచిత భోజనం & వసతి. జీతం: 15,000- 30,000 గ్యారెంటీ. ✆ 9666796641

గుంటూరులో మేధా తెలుగు యూట్యూబ్ & పోటల్ మీడియా ఛానల్‌కు ప్రెషర్స్ ఫుల్/పార్ట్‌టైమ్ స్టాఫ్ కావలెను. స్మార్ట్ ఫోన్, బైక్ అవసరం. 9010334569.

గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ /మార్కెటింగ్ మేనేజర్లు కావలెను. ✆ 8977774177, 7989857481, 8121232581.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజ్ నందు Junior / Senior Accountant గా పనిచేయుటకు పురుషులు కావలెను. విద్యార్హతలు: B.Com / M.Com, MS Office, వయస్సు: 30 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరములకు సంప్రదించండి: ఫోన్ 8978480429.

SECURITY GUARDS

గుంటూరు సిటీలో పర్మినెంట్ డ్యూటీకి గార్డులు కావలెను. జీతం: 18000, అర్హత: 10th ఆపైన, వ:35-45 సం.లోపు 7731864444, 9553803009.

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో లేదా ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అత్యధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). ✆ 83338 33368.

బంగారం బ్యాంకులో/ ఏ ఇతర సంస్థలో తాకట్టులో ఉన్నను విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) Ph. 81422 92071.

బంగారం బ్యాంకులో ఏ ఇతర సంస్థలో తాకట్టులో ఉన్నను విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర: 7989731043.

TO LET

అరండల్‌పేట 8/5వలైన్, డొంకరోడ్డు, ఐసిస్ఫాత్రి దగ్గర, పైఅంతస్తు ఆఫీసుకు అద్దెకు ఇవ్వబడును (800 sq ft) 2 బాత్రూమ్‌లు, నీటివసతి కలదు) అద్దె 8 వేలు, శాఖాహారులు మాత్రమే. ✆ 9704253140.

గమనిక: ఈనాడులో ప్రచురితమయ్యే ప్రకటనల్లో... పాఠకులు ఎవరికి వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ...

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వడం. పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9FM Vijayawada — ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు — సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
మ్యా నేవా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm — For Advertising on Eenadu FM Contact 80080 03297